# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 16 ఫిబ్రవరి 2025





## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ : జిల్లా కలెక్టర్ మను చౌదరి








సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయం లో ఎటువంటి రాజి పడకుండా కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. శనివారం రోజున జిల్లా పరిధిలోని గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ పాతూరు లోగల మహత్మ జ్యోతి భాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ గురుకులం లో 484మంది బాలికలు విద్యను అభ్యశిస్తున్నట్లు, గురుకులానికి కావలసిన సౌకర్యాల గూర్చి అడగ్గా ఇడ్లి పాత్రలు, కొన్ని బాగోన్లు కావాలని, డార్మెటరీ లో విండోస్ డోర్స్ రిపేర్ ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అన్ని సౌకర్యాలు అందిస్తానని హామీ ఇచ్చారు. డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట చేసే సిబ్బందితో మాట్లాడారు. కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పాటించాలని సామాగ్రి దొరకలేదని సాకులు చెప్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు వాడకూడదనీ సూచించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బై పి సి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్ట్ పైన గ్రిప్ ఉండాలని ఇష్టంతో చదవాలని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతుంటే వస్తాయని, అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున బాగా ప్రిపేర్ మరియు రివిషన్ చెయ్యాలని సమయం వృధా చెయ్యవద్దని అల్ థ బెస్ట్ తెలిపారు. కలెక్టర్ వెంట గజ్వేల్ తహసీల్దార్, ఎంపిడివో గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ రోడ్లకు మహర్దష



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపాలిటీలోని రోడ్లన్ని సిసి రోడ్లుగా మారుతున్నాయి ఇంతకుముందు మున్సిపాలిటీలోని రోడ్లపై వాహనాలు నడిపించాలన్న, నడవాలన్న నరకం కనిపించేది. మిషన్ భగీరథ పేరుతో రోడ్లన్ని తవ్వేసి అట్లాగే ఉంచారు. దానిద్వారా అన్ని వార్డులలో రోడ్లన్ని గుంతలమయంగా మారాయి. ముఖ్యంగా సేవాలాల్ చౌక్ నుండి పంచాగామ కమాన్ వరకు గల రోడ్డు 3 ఫీట్ల లోతు గుంతలతో దారుణంగా తయారయ్యింది. వాహనదారులు అటువైపు నుండి వెళ్లాలంటేనే జంకేవారు. సుమారు 11 ఏళ్లుగా ఇదే రహదారిపై ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. అక్రమంగా తరలివెల్లే ఇసుక లారీలు,కట్టెల ట్రాక్టర్లు,రేషన్ బియ్యం వాహనాలు తప్ప ఇతరులు ఆ దారిగుండా వెళ్ళేవారు కాదు. ఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ గత 3 రోజులుగా రాత్రిపగలు లేకుండా ఈ రోడ్డు మరమ్మత్తు పనిలో ఉన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో ఆదేశాల మేరకు మున్సిపాలిటీ రోడ్లన్ని అద్దంల ఏర్పాటు చేస్తున్నాము అన్నారు. బైపాస్ రోడ్డు కోసం ప్రజల వినతిమేరకు ఆయన స్పందించి లక్షల రూపాయల వ్యయంతో తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నాము అన్నారు.

## గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదు-పాయాలు మెరుగుపడాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




మిగతా 4లో



## శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి : పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్: శ్రీశ్రీ సాద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో శనివారం సంత్ శ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ మహారాజ్ మరియు దేవదాస్ మహారాజ్ విచ్చేశారు అనంతరం వారికి శాలువాతో సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అనంతరం వారు ర్యాలీగా రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు వెళ్లి సేవాలాల్ మహారాజు బారి చిత్రపటానికి గజమాల వేసి అందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట బంజారా యువకులు మరియు నాయకులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన

### యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి : కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా





మిగతా 4లో

## మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన సిరిసిల్ల రాజయ్య



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : ఉమ్మడి మద్దూరు మండల మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి మాతృమూర్తి గిరి మధురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ మహాపడిపూజ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆరేపల్లిలో శనివారం శివ మహాపడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామ శివస్వాముల అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పుష్పాభిషేకం చేపట్టి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాడిన భజనలు, కీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల నుండి శివస్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం పెద్ద శంకరంపేటలో బంజారా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా భోగ్ బండార్ నిర్వహించడంతోపాటు ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజు నాయక్.. మండల బంజారా సంఘం బాధ్యులు రమేష్ విట్టల్.. గోపాల్.. బాల్య.. పులియా నాయక్. ఆయా గిరిజన తండాల బంజారా సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజి లక్ష్యాన్ని చేరుకోవాలి





పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : బ్యాంకు లింకేజి లక్ష్యాన్ని చేరుకోవాలని డీపియం మోహన్ అన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవన్లో నిర్వహించిన ఐకెసి సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలోగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని, బ్యాంకు లింకేజి రుణాలపై గ్రామాలలో మహిళలకు అవగాహన కల్పించాలని, పెండింగ్లో ఉన్న రుణాల రికవరీపై వివరించాలని ఆయన సూచించారు. స్త్రీనిధి రుణాలు సక్రమంగా వినియోగించేలా .చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపియం గోపాల్, సీసీలు యోహాన్, నిరంజన్, సిబ్బంది స్వరూప, సాయిరెడ్డి తదితరులున్నారు.

## మహిళా శిశు సంరక్షణ పై అవగాహన సద్దస్సు. - డిడబ్ల్యుఓ లలిత కుమారి




సదాశివపేట మేజర్ సూర్య న్యూస్ : సదాశివపేట అంగన్వాడి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహిళా శిశు సంరక్షణ, బాల్య వివాహాలను అరికట్టుట అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి హాజరై బాల్య వివాహాల అరికట్టుట, మహిళా శిశు సంరక్షణ ముఖ్యంగా ఆడపిల్లపై జరుగుతున్న వివిధ రకాల సమస్యలపై చర్చించారు. 2006 యాక్ట్ ప్రకారం బాల్య వివాహాలను అరికట్టుట ఆడపిల్లల భద్రత మహిళా సంరక్షణ వివిధ అంశాలపై అంగన్వాడి టీచర్లకు వివరించడం జరిగింది. ముఖ్యంగా బాలల హక్కుల సంరక్షణ, మాత శిశువు మరణాల రేట్ తగ్గించడమే మన ప్రధాన లక్ష్యము అని డిడబ్ల్యూఓ అధికారి లలిత కుమారి అన్నారు. బాలల మరియు మహిళల కు సంబందించిన సమస్యల గురించి హెల్ప్ లైన్ నెంబర్ తెలియజేయండం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని గిరిజన గురుకుల పాఠశాలలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రిన్సిపల్ వెంకటనారాయణ విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బంజారాల అభివృద్ధికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషిని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటనారాయణ కొనియాడారు. అనంతరం విద్యార్థులు సాంప్రదాయ బంజారా నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజెపి ఎమ్మెల్సీ అభయర్థుల గెలుపు కోసం ప్రచారం



కౌడిపల్లి మేజర్ న్యూస్: మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తమ అభ్యర్థులను గెలిపించాలని కౌడిపల్లి మండల కేంద్ర%శీ%లో శనివారం నాడు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎన్నికల ఇంఛార్జి రాజేందర్ ఆధ్వర్యలో ప్రచారం చేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎంఎల్సి ఎన్నికల ఇంచార్జీలు సులోచన, పద్మావతీ, మండల అధ్యక్షులు రాకేష్, నర్సాపూర్ సీనియర్ నాయకుడు అంజాగౌడ్, మండల కార్యదర్శి కృష్ణ, మైనారిటీ మోర్చా అధ్యక్షులు మోమిన్ పాల్గొన్నారు.

## శ్రీ బాల వీర హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు. గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శనివారం నాడు సదాశివపేట మండలంలోని మద్దికుంట తాండ గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ జయంతి సందర్భంగా సదాశివపేట పట్టణంలోని వీధి వీధినా యువకులు సేవాలాల్ భక్తి పాటలతో నృత్యాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్, రమేష్, రాము, నరేష్, హరి, తరుణ్, వినోద్, శ్రీనివాస్, రవి, శంకర్, శ్రావణ్, అనిల్, ప్రవీణ్, పవన్, రవి, మద్దికుంట పెద్దతండ, మద్దికుంట చిన్న తండా, తంగడపల్లి తాండ ప్రజలు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రామ డిడిఎఫ్ సంస్థ సభ్యులు పరీక్ష సామాగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డిడిఎఫ్ సంస్థ సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని గ్రామానికి మండల స్థాయి జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిడిఎఫ్ సభ్యులు శివకుమార్, భామండ్లపల్లి కృష్ణ, కొంగర రాజు, దుబ్బుడు మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భవితాలో ఘనంగా వీడ్కోల సమావేశం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో శనివారం నాడు ఘనంగా వీడ్కోల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు పలకడం జరిగింది. ఇందులో ద్వితీయ సంవత్సరం మొదటి సంవత్సరం విద్యార్థులు ఆటపాటలతో అలాగే కళాశాలలో వారు పొందిన అనుభూతులను వివరించడం జరిగింది. అధ్యాపకులు కూడా వారి అనుభవాలను విద్యార్థులకు చదువు పట్ల సూచనలు సందేశాలను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యతోపాటు క్రమశిక్షణతో కూడిన చదువు ఉంటే సమాజంలో మంచి పేరు నైపుణ్యాలు ఉండవచ్చా అని పేర్కొన్నారు. ఈ రోజు నుంచి విద్యార్థిని విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని వారు కోరారు. గతంలో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించామన్నారు. వాటిని మళ్లీ ఈ విద్యా సంవత్సరంలో కూడా రాష్ట్ర జిల్లా పట్టణ స్థాయి ర్యాంకులను మన విద్యార్థులు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మనోహర్, మల్లేశం, సాధన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవికుమార్, కళాశాల అధ్యాపకులు మొదటి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారం ఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ మరియు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చిత్రపటానికి శిరాభిషేకం నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో బంజారా సోదరుల కోసం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు అలాగే నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఖేడ్ నియోజకవర్గంలో బంజారా భవన్ మరియు ప్రతి తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి ప్రతి తాండకు బీటి రోడ్లు వేయించారని తెలిపారు. గిరిజనుల కోసం వసతి గృహాలను పాఠశాలలను నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ కౌన్సిలర్ విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు లక్ష్మణ్ రావు, నారాయణ, మల్గొండ, ఉబేద్, అంజా గౌడ్, శంకర్ నాయక్, సంతోష్ కురుమ, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు .

## సమగ్ర సర్వేలో పాల్గొనని వారికోసం మరొక అవకాశం :సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

సిద్దిపేట:మేజర్ న్యూస్: సమగ్ర సర్వేలో పాల్గొని ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా వివరాలు నమోదు చేసుకోవాలని పట్టణ ప్రజలను కోరారు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్. ఈ మేరకు శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ నవంబర్లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అధికారులు వివరాల సేకరణకు వచ్చిన సమయంలో ఇంటికి తాళం వేసి ఉండడం వల్ల,కొందరు ఆసక్తి లేకపోవడం తదితర కారణాలతో ఇంటి జాబితాలో ఉన్నా కానీ సర్వేలో నమోదు కాబడని కుటుంబాలకి ఈ ఆదివారం నుండి ఈనెల 28 వరకు మరో అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని సర్వేలో భాగస్వామ్యమై తమ వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సర్వేలో 040-21111111 టోల్ ఫ్రీ నెంబర్ కు కుటుంబ సభ్యులు ఎవరైనా లేదా పెద్దలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ చేసి వివరాలు వెల్లడించాలన్నారు. డేటా బేస్ లో కాలర్ ఆధార్ లేదా ఫోన్ నెంబర్ ఉందో లేదో ధృవీకరించడానికి ప్రాథమిక తనిఖీ చేయబడుతుందని వివరాలు ఇప్పటికే ఉన్నట్లయితే తదుపరి చర్యలు తీసుకోబడుతాయని చెప్పారు. డేటా బేస్ లో వివరాలు లేనట్లయితే అభ్యర్థన అధికార పరిధిలోని ధ్రువీకరణ అధికారికి ఫార్వర్డ్ చేయబడుతుందన్నారు. %http://seeepcsurvey.cgg.gov.in% లింక్ ద్వారా వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి ఫారంను డౌన్లోడ్ చేసి పురపాలక సంఘంలో అందజేయాలని సూచించారు. టోల్ ఫ్రీ ద్వారా ఫోన్ చేసిన దరఖాస్తు దారులకు పురపాలక సంఘం కార్యాలయంలో సంబంధిత సిబ్బంది ద్వారా దరఖాస్తు ఫాం లను తీసుకుని వివరాలను నమోదు చేసి పురపాలక సంఘం కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## ఎవరి మతాలు వారికి గొప్పవే, దాడులు చేయడం అనైతికం

### చిలుకూరు ప్రధాన అర్చకుడి పై దాడి హేహమైన చర్య : తెలంగాణ రాష్ట్ర గవర్నెన్స్ వింగ్ జాయింట్ సెక్రెటరీ సుక్కల నాగరాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఎవరి మతాలు వారికి గొప్పవే. వారి వారి సాంప్రదాయాలను, వారి మతం సిద్ధాంతాలను బట్టి వారు నడుచుకుంటారని, కొందరు నాస్తికులు కొన్ని మతాల సిద్ధాంతాలను కించపరుస్తూ, ఆ మతాలకు సంబంధించిన వ్యక్తులపై దాడులు చేయడం అనైతికమని తెలంగాణ రాష్ట్ర గవర్నెన్స్ వింగ్ జాయింట్ సెక్రెటరీ సుక్కల నాగరాజు అభిప్రాయపడ్డారు. గత కొద్ది రోజుల క్రితం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చిలుకూరు బాలాజీ దేవస్థానంలో ఆ దేవస్థానం ప్రధాన అర్చకుని పై నాస్తికులు దాడి చేయడం పై ఆయన స్పందిస్తూ పై విధంగా మాట్లాడారు. ఎవరి నమ్మకాలు వారికి ఉంటాయి. అంతే తప్పా తమ నమ్మకాలను ఎదుటివారిపై రుద్దడం సమంజసం కాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. ఏ మతమైనా సాత్వికాన్ని కోరుకుంటుందని దాడులను సహించదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఏ మతానికి సంబంధించి ఆయా సిద్ధాంతాలను పట్టే అక్కడి దేవాలయాలైన, చర్చిలైన, మసీదులైనా అందులో సేవలు చేసే వ్యక్తులు నడుచుకుంటారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎవరికి ఇందులో సొంత నిర్ణయాలు ఉండవని ఆయా మతానికి సంబంధించిన వ్యవస్థ ప్రకారమే వారు ఉంటారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకుడి పై దాడి యావద్దేశం ఖండిస్తుందని ఎవరు ఇలాంటి చర్యలను సమర్థించి ప్రోత్సహించరని ఆయన అన్నారు. ఇకనైనా నాస్తికులు తాము ఇష్టం ఉన్నట్లు ఉండవచ్చని తమలాగే ఎదుటివారు ఉండాలనే ఆలోచన వీడనాడాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

## కష్టించే మనస్తత్వం మీనాక్షి నటరాజన్ సొంతం



గజ్వేల్ మేజర్ న్యూస్ :కష్టించే మనస్తత్వం కలిగిన మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్రానికి ఇన్చార్జిగా రావడం పార్టీ శ్రేణుల అదృష్టమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షా రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన మీనాక్షి నటరాజన్ కార్యకర్తల కష్టానికి ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆమెతో కలిసి తాను పాదయాత్ర చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతుండగా, అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యత తనతో పాటు పార్టీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. అయితే రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీతో పాటు రైతు భరోసా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం, పేదలకు 200ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో చేపట్టిన కుల గణనతో ప్రతిపక్ష పార్టీలు వణికి పోతుండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడం సాహసోపేత నిర్ణయమని, అంతేకాకుండా వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడంతో పాటు ఏ వర్గానికి అన్యాయం జరగనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషదాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో జంగం రమేష్ గౌడ్, అజ్గర్, డప్పు గణేష్, సమీర్, నరేష్, శ్రవణ్, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

### నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామ పరిధిలోని కొత్త తండా లో బంజారా ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా కొత్త తండాలో కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో తండావాసులు పాల్గొని అనంతరం సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక సంఘ సంస్కర్త, బంజారాల ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు. భారతదేశంలో సుమారు 10 కోట్లకు పై చిలుకు జనాభా కలిగిన బంజారాలు ఏటా సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారు. నేడు తెలంగాణలో ప్రభుత్వం అధికారికంగా ఈ జయంతి వేడుకులు జరుపుతోంది. సేవాలాల్ తన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలు బోధించాడు. అందులో ముఖ్యంగా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. అందుకే సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారు. సేవాలాల్ ప్రజల మూఢ విశ్వాసమైన జంతు బలికి తీవ్ర వ్యతిరేకి, జాతి జాగృతి కోసం ఎంతో హితబోధ చేశాడు. తన జాతి వారిని బ్రిటిష్ వారి నుంచి, ముస్లిం వారి నుంచి కాపాడిన ఘనుడు. అందుకే నేడు బంజారా జాతి ఆయన జయంతిని ఘనంగా జరుపుకుంటున్నారు. సేవాలాల్ జయంతి వేడుకలు జరిగే సమయంలో బంజారాలు తమ జాతి డిమాండ్లు నెరవేర్చాలని ఎన్నో ఏళ్ళుగా ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. అందులో ప్రధానంగా గోరబోలి బాషాను 8వ షెడ్యూల్లో చేర్చాలని, అలాగే ఫిబ్రవరి 15న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సెలవు దినంగా ప్రకటించాలని కోరుతున్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ జీవితం మహోన్నతం



గజ్వేల్ మేజర్ న్యూస్: శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శనీయమని, మహోన్నతమైనదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో బంజారాలు నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీ సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తుండగా, బంజారాల పాలిట దైవంగా నిలుస్తూ గొప్ప సంఘ సంస్కర్తగా పేరు తెచ్చుకున్నట్లు స్పష్టం చేశారు. జాతి ఉన్నతికి ఎనలేని కృషి చేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ మూఢనమ్మకాలు, హింస, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బంజారాలను చైతన్యం చేసినట్లు గుర్తు చేశారు. స్వచ్ఛమైన జీవితం గడిపి ఆదర్శంగా నిలవాలని బంజారాలకు బోధించిన ఆయన స్ఫూర్తితో నేటి తరం యువత అదే బాటలో నడుస్తున్నట్లు చెప్పారు. అయితే బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశవ్యాప్త పర్యటన చేపట్టి వారి పాలిట దేవుడు, ఆరాధ్య దైవంగా నిలిచిన మహోన్నతుడు శ్రీ సంత్ సేవాలాల్ అని కొనియాడారు. కొండ ప్రాంతాలు, గ్రామాలకు దూరంగా, అడవుల్లో సమైక్య జీవనం గడిపే బంజారాల ప్రేమ, అనురాగం వారి సొంతమని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహా రెడ్డి, నేతలు జంగం రమేష్ గౌడ్, చెప్యాల రాజ శేఖర్ రెడ్డి, అజ్గర్, ప్రమోద్, అంజి , డప్పు గణేష్, లష్కర్ సత్తయ్య, మహేందర్, తిరుపతి, మోతిలాల్, మహేందర్, వసంతరావు, జయేందర్, జయరాం, శత్రు, రాజు, నరేందర్, రమేష్, కత్తర్ సింగ్, శ్రీను, కూరాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదు-పాయాలు మెరుగుపడాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ,అందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు.ఐసీసీ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపికైనాయని ,ఎంపికైన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులతో క్రీడలు,నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు. సర్వశిక్షాభియాన్ , పీఎం శ్రీ పథకం, నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు





హోలిస్టిక్ గా అభివృద్ధి చేయాలని అన్నారు . జిల్లా లో పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులను తరగతి గదుల నిర్మాణం, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ఈడీ లైటింగ్, లైబ్రరీ అభివృద్ధి, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ల్యాబ్ ఏర్పాట్లు, స్పోర్ట్స్ కిట్స్ ,వంటి తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలని అధికారులకు సూచించారు . పాఠశాలల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అన్నారు. నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తిచేయాలి. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి. అధికారులు సమన్వయం తో వేగంగా పూర్తీ చేయాలని పేర్కొన్నారు. ఈ పథకం కింద ప్రాధాన్యత గా బాలబాలికలకు సురక్షిత, శుభ్రమైన వాతావరణం కల్పించడం, పర్యావరణహిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం , టెక్నాలజీ ఆధారిత బోధన అభ్యాస పద్ధతులను అందుబాటులోకి తేవడం , క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను లక్ష్యాలు గా చేర్చడం జరిగిందన్నారు . సర్వశిక్షాభియాన్,పథకం జిల్లాలోని పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ ,పరికరాలు వంటి మెటీరియల్ కొనుగోలు చేసి స్టాక్ రికార్డ్స్ లో నమోదు చేయాలని తెలిపారు . ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిత్యం సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తీ చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో,డి ఇ ఓ వెంకటేశ్వర్లు , ఈ ఈ పి ఆర్ జగదీశ్ , జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంఈవోలు , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన

## ● యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి : కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...గంజాయి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి. యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి : కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి బారీన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.ఈ విషయంపై శనివారం కలెక్టరేట్లో నిర్వహించిన నార్కోటిక్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ పాల్గొని పలు అంశాలపై సూచనలు చేశారు. యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల



అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. . ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెల వారి పేరెంట్, టీచర్ మీటింగ్లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్లు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు తమ ఏరియాలలో



గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా ఉంచాలని, ప్రతీ నెల తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతరపంటగా వేసినా సంబంధిత రైతుల భూమిని జప్తు చేస్తారని తెలిపారు.ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ నిరంతర తనిఖీల ద్వారా పనిచేస్తుందని చెప్పారు జిల్లాలో ఇప్పటివరకు 17 కేసులు నమోదు చేయడం జరిగిందని 99 కేజీల గంజాయి,మత్తు పదార్థాలను సీజ్ చేయడం జరిగిందని దీని విలువ 19 లక్షలు ఉంటుందన్నారు. సమాజాన్ని బాగు చేయాలంటే అన్ని శాఖల సమన్వయం చాలా అవసరమని పేర్కొన్నారు.జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, యాంటీ డ్రగ్ డిఎస్పి పుష్పన్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డి డబ్ల్యు ఓ, హైమావతి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజేష్, విద్యా శాఖ నుండి హరీష్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సేవలు భేష్

- ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బంది
- హాజరు శాతం, సమయ పాలన, ఉత్తమ సేవలలో గతం కంటే మెరుగు

**:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**







కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, రోగుల గదులు, మందుల నిల్వ ఉండే గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి డాక్టర్స్ సేవవల గురించి ఆరా తీశారు. సిబ్బంది సేవలుబాగున్నాయా, ఏమైనన సమస్యలు ఉన్నాయి అని అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డాక్టర్లు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని సిబ్బంది హాజరు బాగుందనీ, గతంలో ఒకసారి తణికి చేసినపుడు సేవలు సరిగా ఉండేవి కావని హాజరు శాతం తక్కువగా ఉండేదని గుర్తు చేశారు. కానీ ఇపుడు అటెండెన్స్ గాని లీవ్స్ విషయం లో గాని అనుమతి తీసుకున్నాకే వెళుతున్నారని తెలిపారు. అలాగే డాక్టర్స్ ఇతర సిబ్బంది కూడా ఏ%శీ%తైతే సమయం ఉందో అంత సమయ%శీ% వరకు సమయపాలన పాటించి రోగులకు సేవలు అంది%శీ%చి పనిచేయడం జరుగుతు%శీ%దని తెలిపారు. హెల్త్ సర్వీస్ విషయం లో ఇతర జిల్లాల తో పోల్చుకుంటే మన జిల్లా ఏంతో ఇంప్రూవ్మెంట్ గా ఉందని అన్నారు. కౌడిపల్లి ఆస్పత్రి లో ఔట్ పేషెంట్స్ గాని ఇన్ పేష%శీ%ట్ సంఖ్య ఎక్కువ ఉందని డాక్టర్స్ ఇంకా శ్రద్ధతో రోగులకు మెరుగైన వైద్యచికిత్స అందించాలి డాక్టర్స్ కు సూచించారు. నిరంతర%శీ% సీసీ కెమెరాల పర్యవేక్షణలో జిల్లా వైద్య అధికారి, కలెక్టర్ పర్యవేక్షిస్తూన్నమన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన భవనానిన్ని మార్చి చివరి వరకు పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నూతన భవనం త్వరలో ప్రారంభించుకుందమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

- మత్తు పదార్థాలపై అవగాహన కల్పించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ
- యాంటీనార్కోటిక్స్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి డిఎస్పి పుష్పన్ కుమార్

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల , కళాశాలలో యాంటీనార్కోటిక్స్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి డిఎస్పి పుష్పన్ కుమార్ ,నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాము కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి తో కలసి విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి పుష్పన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో లభించే కల్లు వలన తాగిన వాళ్లకు దాని వలన కలిగే నష్టాల గురించి వివరించాడు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి వాడడం వల్ల యువతకు కలిగే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలపై వివరంగా విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రస్తుతం కొన్ని షాపుల్లో విద్యార్థులకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేసి వారి నుండి డబ్బులు వసూలు చేస్తూ వారిని బానిసలుగా తయారు చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాన్ని చెప్పారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో ఉపయోగించే మార్ఫింన్ కోకోయిన్ వంటి వాటి వల్ల కలిగే దుష్ప్రయోజనమాలను వివరంగా విద్యార్థులకు తెలియజేశారు. ఎవరైనా గంజాయి కానీ ఇతర మాదకదవ్యాలు తాగినట్టు అనుమానం వస్తే 1908 కి సమాచారం ఇవ్వగలరని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలను వేధింపులకు గురిచేస్తున్న తొగుట మండల సూపర్వైజర్

### హెల్పర్ ఫోనును బలవంతంగా లాక్కొని స్వేచ్ఛను హరించిన సూపర్ వైజర్ పై చర్యలు తీసుకోవాలి

### : సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి భాస్కర్

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక నియోజక వర్గంలోని దుబ్బాక ఐసిడిఎస్ ప్రాజెక్టు తొగుట మండలంలో అంగన్వాడీ టీచర్లను హెల్పర్లను వేధింపులకు గురిచేస్తున్న సూపర్వైజర్ ఆమ్తుల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దుబ్బాక ఐసిడిఎస్ జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మట్లాడుతూ తొగుట మండల కేంద్రంలోని అంగన్వాడీ 3వ సెంటర్లో పనిచేస్తున్న హెల్పర్ లక్ష్మికి విచిత్రమైన పద్దతిలో మెమో జారీ చేయడం సరైంది కాదని విమర్శించారు. హెల్పర్ లక్ష్మి వ్యక్తిగత ఫోనును బలవంతంగా సూపర్వైజర్ లాక్కొని చూడడం వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అన్నారు.గతంలో సూపర్వైజర్ భర్తతో టీచర్లను బెదిరించిన సందర్భాలున్నాయని సూపర్వైజర్ వ్యక్తిగత కక్ష్యలతో వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు.తొగుట అంగన్వాడీ 3వ సెంటర్ ను సందర్శిస్తూ హెల్పర్ లక్ష్మిని నీవు కూడా ప్రతి నెలా కూరగాయలు సబ్బులు చీపుర్లు ఇతర వస్తువులను కొనుగోలు చేసి సెంటర్కు తేవాలని బెదిరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నదని మండిపడ్డారు.ఈ విధంగా సూపర్ వైజర్ పని వ్యక్తిగత కక్ష్యలతో పనిచేయడం ఐ సి డి ఎస్ సేవలకు వ్యతిరేకమైనదని ఐ



సి డి ఎస్ బడుగు బలహీన వర్గాల సేవల కొరకు అంగన్వాడీలను చైతన్యం చేయాల్సిన సూపర్ వైజర్ మెమోలు జారీ చేస్తూ అనైక్యతను సృష్టిస్తు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. హెల్పర్ లక్ష్మికి ఇచ్చిన మెమోను వెంటనే వెనక్కు తీసుకొని సూపర్ వైజర్ అమ్తుల్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వినర్ కొంపల్లి భాస్కర్ సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆహ్వానం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఈ నెల 23వ తేదీన తలపెట్టిన బసవ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని శనివారం ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాటారం చంద్రశేఖర్, వెంకటేష్, రాజు, గోవిందు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.ం

## ఎమ్ఆర్ఎఫ్ పరిశ్రమలో తొలగించిన కార్మికులను తక్షణమే విధులోకి తీసుకోవాలి

### - కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా- మద్దతు తెలిపిన సిఐటియు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ ప్రాంతంలో ఎమ్ఆర్ఎఫ్ (ఏపిఎల్ ) పరిశ్రమలో గత నాలుగు సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గమని ఎంఆర్ఎఫ్ యాజమాన్యం తక్షణమే కార్మికులను డ్యూటీలోకి తీసుకొని వారిని పెర్మనెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలగించిన కార్మికులందరూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ యాజమాన్యం కార్మికులను భయభ్రాంతులకు గురి చేసి వారిని డ్యూటీల నుండి తొలగించడం దుర్మార్గమని ఆయన అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి కంపెనీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్మికులను ఎలా తొలగిస్తారని ఆయన యజమాన్యాన్ని ప్రశ్నించారు. ఎంఆర్ఎఫ్ యజమాన్యం ఇష్టానుసారంగా ప్రవర్తించడం కార్మిక చట్టాలను నిర్ధాక్షణంగా ఉల్లంఘించడం జరిగింది అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. సమస్య గురించి కార్మికులు అడుగుతే వారిని డ్యూటీ నుంచి తొలగించడం అంటే కార్మిక హక్కులను యజమానియం కాలరాస్తుంది అన్నారు. కార్మికుల యొక్క గొంతు యజమాన్యం నిర్ధాక్షణంగా తొక్కుతుంది. ప్రశ్నిస్తే బెదిరింపులు డ్యూటీ నుంచి తొలగించడం ఎంఆర్ఎఫ్ యాజమాన్యం మొక్క నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. తక్షణమే కార్మికులను డ్యూటీ లోకి తీసుకొని కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు అండదండలు ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమ కార్మికులకు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## మ్యాట్రిమోనీ పేరుతో మోసం చేస్తున్న

### నిందితున్ని అరెస్ట్ చేసిన చేర్యాల పోలీసులు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలో మ్యాట్రిమోనీ పేరుతో అ వ మ్మా ం ు ు ల తో పరిచయం పెంచుకొని డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న నిందితున్ని అరెస్టు చేసిన చేర్యాల పోలీసులు. చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక అమ్మాయి మ్యాట్రిమోనీ పేరుతో వచ్చిన లింకును ఓపెన్ చేసి అతనితో మాట్లాడి ఒకరికొకరు నచ్చినారు, పై నిందితుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని తర్వాత తిరిగి ఇస్తానని విడతలవారీగా అమ్మాయి దగ్గర 5,50,000/- వేల రూపాయల తీసుకున్న తర్వాత సెల్ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. అమ్మాయి పెళ్లి పేరుతో పై నిందితుడు మోసం చేసినాడని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది కేసు పరిశోధనలో భాగంగా నిందితుని పట్టుకొని ఈరోజు అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగిందని చేర్యాల సిఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడనే కాకుండా మ్యాట్రిమోనీ పేరుతో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో మరికొంతమందిని అమ్మాయిల వద్ద నుండి డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు తెలియుచున్నది.

## కౌడిపల్లిలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ 286 వ జయంతి వేడుకలు

*- ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజ్ హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.*

కౌడిపల్లి మేజర్ న్యూస్: గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడని సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు శనివారం కౌడిపల్లి మండల కేంద్రంలో గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని సేవాలాల్ చిత్రపటం తో ధర్మసాగర్ గేటు సేవాలాల్ జగదాంబ ఆలయం నుండి భారీగా ర్యాలీ నిర్వహించారు. కౌడిపల్లి మినీ గురుకులం పాఠశాల విద్యార్థినిలు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి డీజే పాటలకు నృత్యాలు చేశారు. చిన్నారుల నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. అనంతరం కౌడిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజు అని ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. బిఆర్ఎస్ హయాంలో గిరిజనులకు పెద్దపీటవేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కవిత అమర్ సింగ్, మాజీ ఎంపీటీసీ సునీత కిషన్ నాయక్, బంజారా బేరి జిల్లా అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్,



ఏడి దశరథ్ నాయక్ , మహేందర్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మూడ్ దన్ సింగ్ నాయక్, యూత్ ఆర్గనైజర్ అమర్ సింగ్, నాయకులు అమర్ సింగ్ ,కోర్ర శ్రీను నాయక్, దూద్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ,నాయకులు దుర్గారెడ్డి ,ఎల్లం ,ప్రవీణ్ రెడ్డి ,ప్రవీణ్ కుమార్ , పోలా నవీన్ కుమార్, సందీప్ కుమార్ ,వివిధ గ్రామాల గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు జీవిత బీమా

### : పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్



కొండాపూర్ మేజర్ న్యూస్- మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 12 మంది పంచాయతీ కార్మికులకు పది లక్షల జీవిత బీమా గ్రామ పంచాయతీ తరపున జీవిత బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని గ్రామ పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్ తెలిపారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు భరోసాగా ఈ బీమా సౌకర్యం ఉంటుందని అన్నారు. పోస్టల్ డ డిపార్ట్మెంట్ ద్వారా బీమా కట్టిన పత్రాలు పంచాయతీ కార్మికులకు అందజేశారు.

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన పార్శ్వ మందిర ప్రతిష్టాపన ఉత్సవాలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో గల పూరి జగన్నాథ్ ఆలయం ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో శనివారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒడిస్సా నుంచి వచ్చిన ప్రత్యేక పూజారులు కలశ శోభాయాత్ర, యజ్ఞమండప ఘాట్ స్థాపన పూజలను అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ, బలరామ, సుభద్ర దేవి మూర్తు లను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కొలన్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన తాండాల నుంచి భారీ సంఖ్యలో చేరుకొని ర్యాలీ నిర్వహించి డీజే చప్పుడుతో అన్ని గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు దేశ వ్యాప్తంగా ఉన్న బంజారాలు సేవాలాల్ జయంతిని ఒక పండుగ లాగా సెలబ్రేట్ చేసుకుంటారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్'. యావత్ భారత దేశం అంతా సంచరిస్తూ ఉప్పు అమ్ముకుంటూ.. ఆవులను మేపుకుంటూ దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ మహారాజ్ ఏకం చేశారు స్థిరనివాసం ఆవశ్యకతను తెలపడంతో పాటు బంజారా జాతిని మూఢనమ్మకాల నుంచి, హింస, మద్యపానం మొదలైన వ్యసనాలకు బానిసలు కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని హితోపదేశం చేశారు. ఈ నేపథ్యంలో గిరిజనులు ఆయనను దేవుడిగా భావిస్తారు. వీటిని దృష్టిలో ఉంచుకొని లంబాడీలు సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించుకుంటారు కొల్చారం మందర హెడ్ క్వార్టర్లో సేవాలాల్ మహారాజు చిత్రపటం ముందు కేక్ కట్ చేసి డీజే చెప్పడంతో నృత్యాలు చేసి సంత్ సేవాలాల్ మహారాజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## ఘనంగా సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు
## వేడుకలలో పాల్గొన్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో శనివారం గిరిజన ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు సందర్భంగా మండలంలోని ఆరు గ్రామాల తాండ వాసులు మండల కేంద్రానికి చేరుకొని బంజారుల నృత్య ప్రదర్శన మధ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొనడంసంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీరాష్ట కార్యదర్శి చౌదరి సుప్రభాత్రా రావు మెదక్ జిల్లా అధ్యక్షాడు ఆంజనేయులు గౌడు బ్లాక్ కాంగ్రెస్రా అధ్యక్షడు రమేశ్ రెడ్డి రాజు నాయక్, మంగ్య నాయక్,లౌద్య రామ చందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, దేవేందర్ నాయక్, సూర్యనాయక్,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, అమర సేనా రెడ్డి,మండల అధ్యక్షుడు మారుతి,నసీరుద్దీన్,పంజా మహేందర్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అల్లాడి వెంకట్ శివప్రసాద్ ,దేమే యాదగిరి,నాగరాజు, కొమ్మట సత్యనారాయణ, కొమ్మట బాబు,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ఆకుల బాలయ్య,లింగం గౌడ్,వినోద్ నాయక్,రవి నాయక్,నాగరాజు, గుమ్మలఅజయ్,మహేష్, వెంకట్, గిరిజన లంబాడి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పక్షాన పోరాడే అవకాశం ఇవ్వండి
### - తెలంగాణ ప్రజా శక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దొడ్ల వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతూ... ఫీజులు వసూలు చేస్తున్నటువంటి వ్యక్తికి మనం ఓటు వేస్తే అవినీతికి ఓటు వేసినట్టే అవుతుంది. అలాగే బిజెపి అభ్యర్థి ఏ సమయంలో ఏ పార్టీలో ఉంటాడో ఆయనకే తెలియదు అలాంటికి వ్యక్తికి ఓటు వేయడం శుద్ధ దండుగని ఆయన అన్నారు. దయచేసి నిరుద్యోగుల పక్షాన పోరాడడానికై పట్టభద్రులు, ఉపాధ్యాయులు నన్ను నమ్మి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన పోరాడి వారికి న్యాయం చేయగలుగుతానని అన్నారు. పట్టభద్రులు ఓటు అమ్ముకునే సాంప్రదాయాన్ని పూర్తిగా విస్మరించాలని ఇది ఒక అదృష్టంగా భావించాలని నిజాయితీ కలగినటువంటి వారికి నిజాయితీగా ఓటు వేస్తే పట్టభద్రుని ఓటుకు చాలా విలువ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సందీప్, సయ్యద్ రషీద్, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని బెక్కల్ గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 17 సోమవారం రోజున జరిగే బెక్కల్ శ్రీరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అర్చకులు పాలకమండలి కమిటీ తెలిపారు. సందర్భంగా శనివారం దేవస్థానం ప్రాంగణంలోని కళ్యాణ మండపాన్ని దేవస్థానం చైర్మన్ చొప్పరి మల్లేశం డైరెక్టర్ ఇమ్మడి శోభ పురుషోత్తం రెడ్డి దేవస్థానం అర్చకులు సిద్దాపురం శివప్ప లు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12న ప్రారంభమైన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈనెల 17 సోమవారం రోజున జరిగే కళ్యాణ మహోత్సవానికి భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కళ్యాణ మండప ప్రాంగణంలో మంచినీటి సౌకర్యం వైద్య సౌకర్యం ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గుడి ప్రాంగణంలో టెంట్ సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి ఆయా గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భద్రప్ప సాయి బాబా గుడి వ్యవస్థాపకులు ఎర్ర రాములు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టోర్నమెంటుకు ఎంపికైన మనిషా




కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని సిరిసినగండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని మనిషా రాష్ట్రస్థాయి లో నిర్వహించే టోర్నమెంటుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది విట్టల్ తెలిపారు పాఠశాలకు చెందిన మనీషా శనివారం నిర్వహించిన సిద్దిపేట అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ఫీల్డ్ స్టేడియంలో నిర్వహించిన టోర్నమెంట్లో 60 మీటర్ల లాంగ్ జంప్ 600 మీటర్ల పరుగు పందెంలో గెలుపొంది ఈనెల 19వ తేదీన హైదరాబాద్లో నిర్వహించే రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో పాల్గొంటున్నట్లు తెలిపారు మనిషాను సిద్దిపేట అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి వెంకటస్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్ గ్రామ పెద్దలు ఉపాధ్యాయ బృందము యువతి యువకులు ఆమెను ఘనంగా సన్మానించారు ఫిజికల్ డైరెక్టర్ ఉప్పలయ్య ను అభినందించారు.

## సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలు పటిష్టం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పాటు సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలు పట్టిష్టమవుతాయని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండల పరిధిలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, బోధన జరుగుతున్నాయని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య అందిస్తున్నారని పిల్లలందరినీ చేర్పించాలని తెలిపారు.పిల్లల తల్లిదండ్రుల సమక్షంలోనే విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష విధానంపై పలు సూచనలు చేశారు.సి ఆర్ పి సంతోష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ బహదూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి,ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి మాధురి ఉన్నారు.

# నాయబ్ తాహసిల్దారుగా
## పదవి బాధ్యతలు స్వీకరించిన రమ్యశ్రీ




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల తాహసిల్దార్ కార్యాలయ నాయబ్ తాహసిల్దారుగా రమ్య శ్రీ పదవి బాధ్యతలను శనివారం స్వీకరించారు. గతంలో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదోన్నతి లో బదిలీపై నిజాంపేట మండలానికి వచ్చారు. మండల ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

# ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ డే పురస్కరించుకొని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్స్‌లో..
# అత్యాధునిక పీడియాట్రిక్ వార్డు, ఐసియును ప్రారంభించిన నందమూరి బాలకృష్ణ
## క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారుల కోసం.. క్యాన్సర్ సహాయ నిధి ఏర్పాటు





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ రోజును పురస్కరించుకొని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్,రీసెర్చి ఇన్స్టిట్యూట్ లో సరి కొత్త పీడియాట్రిక్ ఐసియు, వార్డును ప్రారంభించారు. శనివారం హైదరాబాద్ జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హాస్పిటల్ ఛైర్మెన్ నందమూరి బాలకృష్ణ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ వార్డు, పిఐసియూ ను రోగుల కోసం అందుబాటు లోకి తెచ్చారు. అలాగే క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారుల కోసం ప్రత్యేక సహాయ నిధిని ప్రారంభించారు. ఈ నిధి ద్వారా పేద చిన్నారుల చికిత్స కోసం ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఛైర్మెన్ నందమూరి బాలకృష్ణ, మాట్లాడుతూ, నేటి చిన్నారులకు విద్య, వైద్యం అందించడం ఎంతో అవసరమని అన్నారు. చిన్నారులకు క్యాన్సర్ వస్తే కుటుంబం మొత్తం తల్లడిల్లిపోతుందని, అలాంటి వారికి అవసరమైన అత్యాధునిక చికిత్స అందించడంలో హాస్పిటల్ ఎల్లవేళలా ముందంజ లో ఉందని వివరించారు. 12 పడకలతో ప్రారంభమైన పీడియాట్రిక్ వార్డులు ,120 పడకల వరకూ పెంచడం జరిగిందని అన్నారు. సాధారణ కీమోథెరపీ నుండి అత్యాధునిక బియంటి సదుపాయం హాస్పిటల్ లో అందుబాటులోనికి తీసుకొని వచ్చామని, సుమారు 200 వందలకు పైగా బియంటి చికిత్సలు క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారుల కు అందించామని వివరిస్తూ, ఇది దేశంలోనే అత్యధికమన్నారు. రోజుకు రోజు పెరుగుతున్న రోగుల సంఖ్యను దృష్టి లో ఉంచుకొని హాస్పిటల్ ను విస్తరిస్తున్నామని ,త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాజధానిలో హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. అంత కు ముందు కార్యక్రమంలో పీడియాట్రిక్ ఆంకాలజిస్టు డా.వీరేంద్ర పాటిల్, మాట్లాడుతూ, ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ రోజు ప్రత్యేకతను వివరించారు. ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ 2025 థీమ్ ఇన్స్ ప్రింగ్ యాక్షన్ ను ప్రస్థావిస్తూ క్యాన్సర్ పై పోరాడుతున్న చిన్నారులు ఎదుర్కొంటున్న ఛాలెంజ్ లను ఎదుర్కొని వాటికి అవసరమైన పరిష్కారాలను అందరూ కలసి చూపించాల్సిన అవసరాన్ని ప్రస్థావించారు. హాస్పిటల్ లో క్యాన్సర్ భాదిత చిన్నారుల కోసం ఎన్నో ప్రత్యేకతలు కూడిన సదుపాయాలను ఏర్పాటు చేశామని సాధారణ కీమో థెరపీల నుండి అత్యాధునిక బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్స వరకూ అందించే ప్రత్యేక వైద్య నిపుణుల బృందం నిరంతరాయం సేవలు అందించడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఇపుడు అందుబాటులోకి వచ్చిన కొత్త సదుపాయాలతో మరింత ఎక్కువ మంది చిన్నారులకు సేవలు అందించడానికి వీలవుతుందని వివరించారు. కార్యక్రమంలో చివరగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నారులకు నందమూరి బాలకృష్ణ స్వయంగా బహుమతులు అందజేశారు. చిన్నారులతో ముచ్చటిస్తూ ఫోటోలు దిగారు. చిన్నారులతో పాటూ వారి తల్లితండ్రుల తో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమాలలో ట్రస్టు బోర్డు సభ్యులు జెయస్ ఆర్ ప్రసాద్, సిఈఓ డా.కె కృష్ణయ్య,మెడికల్ డైరెక్టర్ డా టియస్ రావు, మెడికల్ సుపర్డెంట్ డా. ఫణి కోటేశ్వర రావు,మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డా. సెంథిల్ రాజప్ప, పీడియాట్రిక్ ఆంకాలజిస్టు, డా. వీరేంద్ర పాటిల్,తో పాటు ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది, క్యాన్సర్ చికిత్స పొందుతున్న చిన్నారులు,వారి తల్లితండ్రులు ఇతరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా హై బిజ్ టీవీ రియల్టీ అవార్డ్స్ ప్రదానోత్సవం,

- రియల్టీ రంగంలో 40కి పైగా పురస్కారాలు అందజేత,
- హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఘనంగా జరిగిన కార్యక్రమం





హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హై బిజ్ టీవీ రియల్టీ అవార్డ్స్ రెండో ఎడిషన్ అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటెల్ దీనికి వేదికైంది. కార్యక్రమం లో భాగంగా...రియల్టీ సెక్టార్ లో విశేష సేవలు అందిస్తున్న సంస్థలు, వ్యక్తులకు పురస్కారాలను ఇచ్చారు. 40కి పైగా అవార్డులను అందజేశారు. 12 మందికి లెజెండ్ పురస్కారం దక్కింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు,నిర్మాత, పొలిటీషియన్, ప్రముఖ నటుడు వ్యాపారవేత్త మురళీమోహన్ తో పాటు అమీర్ అలీ ఖాన్ (ఎమ్మెల్సీ,న్యూస్ ఎడిటర్ –ది సియాసత్ డైలీ),సి. శేఖర్ రెడ్డి(నేషనల్ వైస్ ఛైర్మన్ – ఐజీబీసీ–సీఐఐ), వి. రాజశేఖర్ రెడ్డి (ప్రెసిడెంట్ – క్రెడాయ్ హైదరాబాద్),విజయ్ వర్ధన్ రావు (సీనియర్ ప్రెసిడెంట్ –మార్కెటింగ్,మహా సిమెంట్ ),వి. నరసింహా రెడ్డి (డైరెక్టర్ – వీరా ఆర్ఎంసీ), ఎం. రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ – హై బిజ్ టీవీ, తెలుగు నౌ),డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ – హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు పాల్గొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో విశేష కృషి చేస్తున్న వారిని గుర్తించి హై బిజ్ టీవీ అవార్డులను ఇవ్వడం హర్షించదగ్గ విషయమని మురళీ మోహన్ అన్నారు. ఎంతో ప్రోత్సాహాన్ని కలిగిస్తుందని, ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన హై బిజ్ టీవీని అభినందించారు. ఇక, భారతదేశం గర్వించదగ్గ కన్ స్ట్రక్షన్ హైదరాబాద్ లో జరుగుతున్నాయని మురళీ మోహన్ తెలిపారు. నగరంలో ఒకప్పుడు నిర్మాణ పనుల కోసం మలేషియా, సింగపూర్, దుబాయ్ కి చెందిన సంస్థలు పని చేసేవని..కానీ ఇప్పుడు మనమే అత్యద్భుత నిర్మాణాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. మరో రెండేళ్లలో 100 ఫ్లోర్ల భవనాలు ఇక్కడ ఏర్పాటవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ఇప్పుడు వెంచర్ కన్ స్ట్రక్షన్ లో, మౌలిక సదుపాయాల కల్పనలో చాలా మార్పులు వచ్చాయని, ఇది శుభపరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. రియల్టీ రంగంలో విశేష కృషి చేస్తున్న వారికి హై బిజ్ టీవీ అవార్డులను ఇవ్వడం ఇది రెండో సారి కావడం విశేషం..! గత ఏడాది ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టింది. ఈ సారి సెకండ్ ఎడిషన్ ను అదే విధంగా నిర్వహించింది. హై బిజ్ టీవీ రియల్టీ అవార్డ్స కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 8008074747 నంబర్ లో సంప్రదించగలరు.

# భ్రమరాంబికానగర్‌లో కార్పొరేటర్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికానగర్ లో శనివారం కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్, బాక్స్ డ్రైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... పార్క్ లను శుభ్రంగా ఉంచుకోవాలని, పక్క నున్న అపార్ట్మెంట్స్ నుండి చెత్త రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించా రు. ఎప్పటికప్పుడు గ్రీన్ వేస్ట్ తొలిగించాలని అధికారులను కోరారు. హార్టికల్చర్ డిపార్ట్మెం ట్ వారు ఆయుర్వేద మొక్కలను పార్క్ కేంద్రంగా పంపిణి చేయాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ వెంకటేష్, రాజు, నర్సింహా, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ సిద్ధి వినాయక శ్రీ దుర్గామల్లీశ్వర ఆలయ 23వ వార్షికోత్సవం





అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక శ్రీ దుర్గామల్లీశ్వర ఆలయం 23వ వార్షికోత్సవ వేడుకలు పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాగణపతి పూజా, పుణ్యాహవాచనం రక్షాబంధనం, నవ కలుషా స్నపనోత్సవాలతో అమ్మవారికి మహా ఘటాభిషేకం జరిగింది. అనంతరం శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోపర్వత్‌నగర్ సంక్షేమ సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ నుండి 10 కి.మీ ట్రాఫిక్ అవగాహన ర్యాలీ – ఏసిపి కె వెంకటరెడ్డి




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్, కొంపల్లి, హైదరాబాద్ పోలీసుల భాగస్వామ్యంతో పౌరులలో రోడ్డు భద్రత మరియు బాధ్యతాయుతమైన ప్రయాణ పద్ధతులను ప్రోత్సహించడానికి ట్రాఫిక్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించింది. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం మరియు పాదచారుల భద్రతపై ప్రభావవంతమైన సందేశాల ద్వారా అవగాహన కల్పించడం ఈ ర్యాలీ లక్ష్యం. ఈ చొరవ సంపూర్ణ విద్య యొక్క దాని దృష్టితో సమలేఖనం చేయబడిన బాధ్యత మరియు క్రమశిక్షణ యొక్క సంస్కృతిని పెంపొందించడానికి పాఠశాలల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమానికి మార్గనిర్దేశం చేయడంలో మరియు మద్దతు ఇవ్వడంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక పాత్ర పోషించారు. ఈ సహకారం గురించి ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి అను సింగ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి అమూల్యమైన సహకారం అందించిన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. వారి ప్రమేయం మా విద్యార్థులు మరియు సమాజంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించడానికి మేము చేస్తున్న ప్రయత్నాల ప్రభావాన్ని పెంచుతుంది. ట్రాఫిక్ అధికారుల ఇంటరాక్టివ్ సెషన్తో ఈవెంట్ ముగుస్తుంది, అందరికీ సురక్షితమైన రహదారులను నిర్ధారించడానికి ఆచరణాత్మక చిట్కాలను పంచుకుంటుంది. ఈ చొరవ సమాజ సంక్షేమం పట్ల ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.

# పాతూరు, మహాత్మ జ్యోతి భాపూలే గురుకుల పాఠశాలల సందర్శించిన : కలెక్టర్ మాను చౌదరి

◆ కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలి


గజ్వేల్ కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయం లో ఎటువంటి రాజి పడకుండా కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు లోగల మహాత్మ జ్యోతి భాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ గురుకులం లో 484మంది బాలికలు విద్యను అభ్యశిస్తున్నట్లు, గురుకులానికి కావలసిన సౌకర్యాల గూర్చి అడగ్గా ఇడ్లి పాత్రలు, కొన్ని బాగోన్లు కావాలని, డార్మెటరీ లో విండోస్ డోర్స్ రిపేర్ ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అన్ని సౌకర్యాలు అందిస్తానని హామీ ఇచ్చారు. డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట చేసే సిబ్బందితో మాట్లాడారు. కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పాటించాలని సామాగ్రి దొరకలేదని సాకులు చెప్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు వాడకూడదనీ సూచించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బై పి సి విద్యార్థులతో



కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్ట్ పైన గ్రిప్ ఉండాలని ఇష్టంతో చదవాలని తెలిపారు. తెలుగు,ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతుంటే వస్తాయని, అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున బాగా ప్రిపేర్ మరియు రివిషన్ చెయ్యాలని సమయం వృధా చెయ్యవద్దని అల్ థ బెస్ట్ తెలిపారు. కలెక్టర్ వెంట గజ్వేల్ తహసీల్దార్, ఎంపిడివో గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పలుగురాళ్లగుట్ట రహస్యాలు ఏంటి

◆ సగం ప్రభుత్వ భూమి సగం ప్రైవేట్ భూమి గా ఎలా మారింది ◆ మైనింగ్ గుంతలను పూడ్చేది ఎవరు ◆ మైనింగ్ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి బలైన పలుగు రాళ్ల గుట్ట



కొండాపూర్ మేజర్ :- మండల పరిధిలోని తేర్పోల్. గోపులారం. మల్లేపల్లి. రెవెన్యూ శివారు ప్రాంతాలలోని పలుగు రాళ్లగుట్ట ఎవరి పాలాయే తేర్ పోల్ శివారులో 34 సర్వే నంబర్ లో సుమారు 55 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. మల్లేపల్లి శివారులో 104 సర్వే నెంబర్లో 46 ఎకరాల పట్టా భూమి కలదు రెండు గ్రామాల రెవెన్యూ శివారులోని పట్టా మరియు ప్రభుత్వ భూమి కలిపి అక్కడి ప్రజలు పలుగురాళ్లగుట్టగా పిలుచుకుంటారు. ఒకటే గుట్ట సగం ప్రైవేటు భూమి సగం ప్రభుత్వ భూమి ఎలా ఉందని సందేహాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉంది ఈ గుట్టలో విలువైన పలుగు రాయి ఉండడం వల్ల సుమారు 40 సంవత్సరాల క్రితం కొందరు వ్యాపారస్తులు మైనింగ్ వ్యాపారాన్ని మొదలుపెట్టారు. పలుగురాళ్ళను బ్లాస్టింగ్ చేసి గుట్టపైనే ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి రాళ్లను పొడిగా చేసి తీసుకెళ్లేవారు. రాళ్ల పొడి నుంచి దుమ్ము ద్వారా చాలామందికి టి బి వ్యాధి సోకి కార్మికులు చనిపోయిన సంఘటనలు చాలానే ఉన్నాయి.. కాలక్రమేనా టెక్నాలజీ పెరిగి ఇస్నాపూర్ పాశమైలారంలో పరిశ్రమ ఏర్పాటు చేసి ఇక్కడి నుండి పలుగురాళ్ళను లారీల ద్వారా తరలించి పొడి చేసి పింగాణి పాత్రలు తయారు చేసే పరిశ్రమలకు అమ్మేవారు. గత పది సంవత్సరాల నుండి మిషనరీల ద్వారా బ్లాస్టింగ్ చేసి పెద్దపెద్ద రాళ్లను హిటాచీలు జెసిబి ల ద్వారా లారీలలో లోడింగ్ చేసి వివిధ పరిశ్రమలకు సప్లై చేసేవారు సుమారు పది ఎకరాల భూమిని మైనింగ్ ద్వారా అనుమతులు తీసుకొని ప్రైవేటు వ్యక్తులు మైనింగ్ వ్యాపారాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపారు. చెర్ల గోపులారం గ్రామం పక్కనే ఈ గుట్ట కలదు నిబంధనల ప్రకారం 100 మీటర్లు లోపు గ్రామం ఉంటే ఎలాంటి బ్లాస్టింగ్ నిర్వహించరాదని ఉన్నప్పటికీ మైనింగ్ వ్యాపారస్తులు అక్రమంగా బ్లాస్టింగ్లు చేసి వ్యాపారాన్ని కొనసాగించడం వల్ల గ్రామంలో ఇండ్లపైన రాళు పడి గోడలకు పగుళ్లు వచ్చి గ్రామస్తులకు ఇబ్బందులైన సందర్భాలు చాలా ఉన్నాయి. క్వారీ గుంతలు చాలా లోతుగా తీయడం వల్ల ప్రజలు ప్రమాదాల గురైన సంఘటనలు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. మైనింగ్ వ్యాపారస్తులు రాయిని తీసుకోవాలని నిబంధనలు ఉన్న మట్టిని కూడా అమ్ముకున్నారు. మైనింగ్ చేసి రాయిని తీసుకున్న తర్వాత మట్టిని పక్కన పోసి తమ లీజు ముగిసిన తర్వాత మళ్లీ ఆ మట్టితో క్వారీ గుంతలను పూడ్చేయాలని నిబంధనలు ఉన్న. ముగిసిన వెంటనే వ్యాపారస్తులు ఆ గుంతలను వదిలేసి వెళ్లిపోయారు. ప్రస్తుతం ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదు. జిల్లాస్థాయి రెవెన్యూ మైనింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు. సగం గుట్ట ప్రైవేటు భూమి సగం గుట్ట ప్రభుత్వ భూమి ఎలా మారింది. వ్యాపారస్తులు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారాలు కొనసాగించి కోట్లు గడించి క్వారీ గుంతలు అలాగే వదిలేసి వెళ్లిపోయిన పట్టించుకునే నాధుడు లేదు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పలువురాళ్ల గుట్ట రహస్యం ఏమిటో విచారణ చేసి అక్రమంగా వ్యాపారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్వారీ గుంతలను పూడ్చేసి ఈ భూమి ప్రైవేటు ప్రభుత్వ భూమి ఎలా ఇలా మారిందో విచారణ జరిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు .

# సంగారెడ్డి జిల్లా సాయుధ పోలీసు దళాలకు వార్షిక పునర్ ఉచ్చరణ (మొబిలైజేషన్) 15-రోజుల శిక్షణ కార్యక్రమం

◆ పర్సనల్ సెక్యూరిటీ అధికారులు విఐపి భద్రత విషయంలో ఏమాత్రం ఏమరపాటుగా ఉండటానికి వీలులేదు.. ◆ రోజు వ్యాయామం చేస్తూ ఫిజికల్ ఫిట్నెస్ కాపాడుకోవాలి.. ◆ విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి, ప్రజల మన్ననలు పొందాలి..:జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్



సంగారెడ్డి మేజన్ న్యూస్ ప్రతినిధి...వార్షిక పునర్ ఉచ్చరణ మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రారంభ పరేడ్ కు హాజరైన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 305 మంది ఆర్మడ్ రిజర్వ్ అధికారులు, సిబ్బందికి ఈ రోజు తేది: 15.02.2025 నుండి 15-రోజుల పాటు ప్రాథమిక శిక్షణను గుర్తు చేస్తూ.. ప్రతి రోజు ఉదయం ఫిజికల్ ట్రైనింగ్ మరియు పెరేడ్, మాబ్ ఆపరేషన్, లాఠీ డ్రిల్, ఆయుధాలపై శిక్షణ, నాకబందిలో పాటించవలసిన మెళకువలు, ఇలా మారుతున్న సామాజానికి అనుగుణంగా విధి నిర్వాహణలో ఏవిధంగా నడుచుకోవాలని, వృత్తిరిత్యా నైపుణ్యతపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. దీనితో పాటు ఆర్మడ్ సిబ్బంది వివిధ కేసులలో నేరస్తులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టేటప్పుడు ఏ,ఏ కేసులలో దోషులను సంకెళ్ళు వేయవచ్చు, విఐపి, వివిఐపి, సెక్యూరిటీ మరియు ఎస్కార్ట్ చేసేటప్పుడు పాటించవలసిన మెలకువలు తదితర అంశాలపై శిక్షణ తరగతులు అందించడం జరుగుతుంది అన్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులు సిబ్బంది ప్రతి రోజులు వ్యాయామం చేస్తూ ఫిజికల్ ఫిట్నెస్ ను కాపాడుకోవాలని అన్నారు. ఈ 15-రోజుల మొబిలైజేషన్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డ్ లు ప్రకటించడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలి..జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమంలో ఎఆర్ డియస్పీ నరేందర్, ఆర్ఐ లు రామరావ్,



రాజశేఖర్ రెడ్డి, డానియొల్, శ్రీనివాస్ రావ్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారించుటకు నేషనల్ హైవే మరియు ఆర్ అండ్ బి అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. హైవే పైన జరిగిన ప్రమాదలు ఓవర్ లోడ్ మరియు డ్రైవర్ డ్రింక్ చేసి ఉన్నందున ప్రమాదం జరుగుతాయని, అలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాషన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి మరియు నేషనల్ హైవే అధికారులకు సూచించారు. రోడ్డు పక్కల నో షాపింగ్..నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు తో పాటు ప్రమాద సూచికల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# పరీక్షల నిర్వహణలో పారదర్శకత

-డిఐఈఓ రవీందర్ రెడ్డి, -ప్రాక్టికల్ పరీక్షలను పరిశీలించిన డీఈవో




బెజ్జంకి,సూర్యన్యూస్: పరీక్షల నిర్వహణలో మరింత పారదర్శకత పెంచేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సిస్టంతో అనుసంధానం చేశారాని డిఐఈఓ రవీందర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి ఇంటర్మీడియట్ జనరల్,ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది ప్రాక్టికల్ పరీక్షలకు మొదటిసారిగా డిపార్ట్మెంటల్ అధికారులతో సంబంధం లేకుండా పరీక్షలు కొనసాగుతాయన్నారు. సిసి టీవీ కెమెరాల పర్యవేక్షణలో ఇంటర్మీడియట్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ సిస్టంతో అనుసంధానం చేస్తూ బోర్డు కార్యదర్శి కృష్ణాదిత్య నిర్ణయం తీసుకున్నారన్నారని డిఐఈఓ రవీందర్ రెడ్డి తెలిపారు. వచ్చే మార్చి నెల 5వ తేదీ నుంచి థియరీ పరీక్షలు కూడా సీసీ కెమెరాలు పర్యవేక్షణలోని కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని రవీందర్ రెడ్డివిద్యార్థులకు సూచించారు. జిల్లా పరీక్షల కమిటీ మెంబర్ గంగాధర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభిమాన నాయకుడు కేసీఅర్ తో అక్షరాభ్యాసం

– గజ్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి కొమ్ము నవీన్ కుమార్



గజ్వేల్ మేజర్ న్యూస్ : నాలుగు సంవత్సరాలు గా కేసీఆర్ తో తన కొడుకి అక్షరభ్యాసం చేయించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి ఎదురుచూస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ అదినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసీఆర్ దృష్టికీ కల్వకుంట్ల వంశిధర్ రావు, అంజిరెడ్డి, మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబైర్ తీసుకుపోగా విషయం తెలుసుకున్న కెసిఆర్ ఏర్రవల్లి లోని పామ్ హౌస్ కి పిలుపిచ్చుకొని ఆ అబ్బాయికి అక్షరాలు దిదిచ్చిన కెసీఆర్. మంచి చదువులు చదువుకొని వృద్ధిలోకి రావాలని రాష్ట్ర దేశ అభివృద్ధి కోసం పనీ చేయాలనీ అందరికీ ఆదర్శంగా ఉండలని రోహాన్ తేజ్ నీ ఆశీర్వదించినారు. కొమ్ము నవీన్ కుమార్ గజ్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి మాట్లాడుతూ నా అభిమాన నాయకుడు, నా గురువు, నా దైవం అలాంటి నాయకుడి తో నా కుమారుని కి అక్షరాభ్యాసం చేయించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. నాలుగు సంవత్సరాలు గా ఎదురుచూసిన నా కోరిక నెరవేరింది అన్నారు.